క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న క్లబ్ సభ్యులు

భువనగిరి : పట్టణ కేంద్రంలోని గంజ్ ఏరియా మెయిన్‌రోడ్డుపై వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం క్లబ్ ఇంటర్‌నేషనల్ కార్యదర్శి ఇరుకుల్ల రామకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శి చంద్రశేఖర్, జోన్ చైర్మన్ ప్రభాకర్ ప్రోగ్రాం చైర్మన్ సత్యనారాయణ, సభ్యులు సోమన్న, శేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్ష



దీక్షలో లప్పానాయక్ తండావాసులు

యాదగిరిగుట్ట రూరల్: బస్వాపురం రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న తమకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లప్పానాయక్ తండా వాసులు చేపట్టిన నిరసన దీక్ష గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. దాతర్‌పల్లి గ్రామంలో లే అవుట్ చేసి ప్లాట్‌లు కేటాయించాలన్నారు. అదేవిధంగా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ డబ్బులను వెంటనే ఇవ్వాలన్నారు. తమకు న్యాయం జరిగే వరకు దీక్షను విరమించమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్, బిచ్యానాయక్, రవికాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీల ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని అలీనగర్, జూలూరు, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. జూలూరు గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా పాంకుంట్ల దయాకర్, ఒంటెద్దు వెంకటేశం, కప్రాయిపల్లి గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా గంగదేవి సత్తయ్య, కలిమి రమేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తడక వెంకటేశం, పాక మల్లేశ్‌యాదవ్ , తోట శ్రీనివాస్, మర్రి నర్సింహారెడ్డి, అనిరెడ్డి జగన్‌రెడ్డి, అంజయ్య, శ్రీశైలం, రాజిరెడ్డి, రమేశ్, క్ల్లెం రాఘవరెడ్డి, టింగిల్‌కార్ వెంకటేశ్, భూపాల్‌రెడ్డి, పడాల సతీష్‌చారి, తోట బాబు, నర్సింహ, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ :మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన ఆకుల ఇంద్రసేనారెడ్డిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, తాళ్లసింగారం గ్రామానికి చెందిన సుర్వి నర్సింహ గౌడ్‌ను కాంగ్రెస్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడిగా , మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన బోయ దేవేందర్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డిలు నియామక పత్రాలను అందజేశారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : ఈనెల 11 న మహాత్మా జ్యోతిబా పూలే జయంతి, 14న నిర్వహించనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి, పవన్ కుమార్, దుబ్బ దానయ్య, పెరమండ్ల యాదగిరి, పల్లెర్ల రామచందర్, గంగారం రమేష్, దుబ్బ లింగం, ఎర్ర మహేష్, ఎల్లంకి మహేష్ ,ఎర్ర రాకేష్, నానాచర్ల రమేష్, గొలుసుల నరసింహ, ఎగ్గే మల్లేశం, ఎదురుగట్ల యాదగిరి పాల్గొన్నారు.

పంతంగి సర్పంచ్‌కి సన్మానం



సన్మానిస్తున్న సర్పంచ్‌లు

చౌటుప్పల్ : రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డు పొందిన మండల పరిధిలోని పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యంను గురువారం సర్పంచ్‌ల ఫోరమ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు మునగాల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు రిక్కల ఇందిర, చిన్నం లావణ్య, ఆవుల రేణుక, చీరిక రాణి, కొర్పూరి సైదులు, గుర్రం కొండయ్య, చౌట వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ కార్యవర్గానికి..

మోత్కూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన మోత్కూరుకు చెందిన డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డితో పాటు డైరెక్టర్లు కె.ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, పెసర శంకర్‌రెడ్డిలను గురువారం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వల్లభాయ్, యాదిరెడ్డి, భాస్కరాచారి, చందర్‌రావు, అంజయ్య, యాదగిరి, రామయ్య, వీరయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర



భువనగిరి : శోభాయాత్రలో పాల్గొన్న గూడూరు నారాయణ రెడ్డి, నాయకులు



శోభాయాత్రలో పాల్గొన్న పీవీ శ్యాంసుందర్‌రావు, కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



చౌటుప్పల్ : ర్యాలీలో పాల్గొన్న నాయకులు, హనుమాన్ భక్తులు



భూదాన్‌పోచంపల్లి : హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు

భువనగిరి : భువనగిరి పట్టణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పెరుమాండ్ల దేవాలయంలో ఉదయం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. పెరుమాండ్ల దేవాలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర సావర్కర్ చౌరస్తా, రాంతడాక్ రామాలయం, జగదేవ్‌పూర్ చౌరస్తా మీదుగా అంజనాద్రీ ఆలయం వరకు సాగింది. కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ జాతీయ సహ కార్యదర్శి గుమ్మల సత్యం జీ హాజరై మాట్లాడారు. ర్యాలీలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ కార్యదర్శి తోట భానుప్రసాద్, పోత్నక్ రాఘవేందర్, సుక్కల శ్రీశైలం, చామ రవీందర్, కర్రె ప్రవీణ్, వేణు, శ్రీనివాస్, శ్రవణ్, వినయ్, భాస్కర్, నర్సింగ్‌రావు, మాయ దశరథ, మహేందర్ గుప్తా, తంగళ్లపల్లి రవికుమార్, శ్రీధర్, సత్యనారాయణ, జనగాం కవిత నర్సింహ్మచారి, శ్రీశైలం, వెంకటేశం పాల్గొన్నారు. పోలీస్ బందోబస్తును డీసీపీ రాజేష్‌చంద్ర పర్యవేక్షించారు.

మజ్జిగ పంపిణీ

భువనగిరిటౌన్ : పట్టణంలో గురువారం నిర్వహించిన హనుమాన్ శోభాయత్ర సందర్భంగా గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కుంభం అనిల్‌కుమార్‌రెడి ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్, సత్యనారాయణ, బర్రె జహంగీర్, బెండ శ్రీకాంత ఈరపాక నర్సింహ, మనోజ్, రాజు పాల్గొన్నారు. వాసవి క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు ఆకుల రమేష్, మాజీ గిప్యూటీ గవర్నర్ గట్టు రమణయ్య, మాజీ అధ్యక్షుడు రెబెల్లి సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో పాలకుర్తి వేణుమాధవ్, రాములు, మహేష్, మురారిశెట్టి రాజు, హనుమంతరావు ఉన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోచమ్మ గుడి నుంచి కనుకదర్గమ్మ గుడివరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, బొట్ల సంపత్, బింగి చంద్రగిరి వెంకటేష్, శంకర్, సాయి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. స్థానిక విద్యుత్ కార్యాలయం నుంచి తొర్రూర్ చౌరస్తా వరకు శోభాయాత్ర కనులపండవగా సాగింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, విశ్వ బ్రాహ్మణ ఏక్తా మహాసంగ్ జాతీయ అధ్యక్షుడు పండిట్ సుభాష్ చంద్ర దీక్షిత్, మాటూరి శివ, ఎంపీపీ నూతి రమేష్, సీఎస్ రెడ్డి, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, బాతరాజు ఉమా బాల నరసింహ, దంతూరి సత్తయ్య, బందారపు లింగ స్వామి, ఏలే చంద్ర శేఖర్, శ్రీనివాస్, మత్స్యగిరి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక శ్రీపాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయంలో ఆకు పూజ చేశారు. అనంతరం జాతీయ రహదారితో పాటు ప్రధాన వీధుల మీదుగా హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. దేవాలయ అధ్యక్షుడు సందగళ్ల నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్, ఊడుగు రమేష్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, విజయసతీష్, సైదులు, నాగరాజు, లింగస్వామి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బొడిగె బాలకృష్ణ, బాస్కర్, తాడూరి పరమేష్, విప్లవ్‌కుమార్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిబావాన్ని అలవర్చుకోవాలి

ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పంతంగి గ్రామంలో గురువారం నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాతరాజు సత్యం, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ బోయ లింగస్వామి, చంద్రోశేఖర్‌రెడ్డి, జంగయ్యగౌడ్, సాయిలు, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కండేశ్వర దేవాలయం నుంచి అయ్యప్పస్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో వీరధర్మజస్వామి, తడక వెంకటేశం, తడక రమేష్, బల్లా దుర్వాసులు, కటకం తుకారం, భారత లవకుమార్, ఎన్నం శివ, సుర్కంటి రంగారెడ్డి, చిక్క కృష్ణ, బడుగు చండీకేశ్వర్, బస్వలింగం, సూరెపల్లి రాము, బాలరత్నం, గౌరీశంకర్, గాంధీ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండల వ్యాప్తంగా గురువారం హన్‌మాన్ జయంతిని నిర్వహించారు. మండలంలోని మర్యాల, రామలింగంపల్లి, బొమ్మలరామారం, చీకటిమామిడి, నాగినేనపల్లి, రంగాపూర్ గ్రామాల్లో హనమాన్ శోభాయాత్ర నిర్వహించారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో శ్రీ వీర హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ శోభా యాత్రను కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యనారాయణ, శశిరేఖ, వెంకటరమణ, రేణుక, నరేష్, అశ్వినిలు అన్నదానం చేశారు. రామకృష్ణ రైస్ మిల్లు యజమానులు లింగయ్య, వెంకటేశ్వర్లు, నరేందర్‌లు మజ్జిగ పంపిణీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు. ర్యాలీలో గుండు శ్రీను, బిక్షపాటి గోవర్ధన్‌రెడ్డి, గునగంటి శ్రీధర్, మహేందర్, వివేక్, భాను, ప్రశాంత్‌రెడ్డి, జనార్దన్, క్రాంతికుమార్‌రెడ్డి, శేఖరాచారి, రామచంద్రయ్య, కె.నాగార్జున్‌రెడ్డి, బి.కళ్యాణ్‌చక్రవర్తి, గడ్డం నర్సింహ, రాజు, గౌరు శ్రీనివాస్, జెక్కా మోహన్‌రెడ్డి, పోచం సోమయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంతో పాటు జనగాం, వావిళ్లపల్లి తదితర గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతిని నిర్వహించారు. సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

గుండాల : మండలంలోని తుర్కలశాపురం లోని హనుమాన్ ఆలయంలో గురువారం హనుమాన్ జయంతిని నిర్వహించారు. అనంతరం నిర్వహించి హనుమాన్ శోభాయాత్రలో ఎంపీటీసీ నరేష్, దశరథ గుప్తా, సమ్మయ్య, యాదగిరి, పరమేశ్వర్, రాజు, నాగన్న, సాయి, యాదగిరి పాల్గొన్నారు.



మోత్కూరు : హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న హనుమాన్ భక్తులు, నాయకులు



సంస్థాన్ నారాయణపురం : శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



ఆలేరురూరల్ : శోభాయాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకులు

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి

రామన్నపేట : ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్ అన్నారు. గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తూకాల తరుగుదల పేరుతో రైతులకు నష్టం కలిగించొద్దన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన వివిధశాఖల అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ కూలీల వేతనాలు, రైతుల కల్లాలకు సంబంధించిన బిల్లుల ఇప్పించాలని ఎంపీటీసీలు దోమల సతీష్, గౌరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు కోరారు. కాగా మొత్తం 15మంది ఎంపీటీసీలకు ఎంపీపీతో కలిపి ఆరుగురు మాత్రమే సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు గౌరిగె నర్సింహ, దోమల సతీష్‌యాదవ్, వేమవరపు సుధీర్‌బాబు, గోగు పద్మ, గాదె పారిజాత,సర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, ఉప్పు ప్రకాష్, అంతటి పద్మ, మెట్టు మహేందర్‌రెడ్డి, చెరుకు సోమయ్య, కోళ్ల స్వామి, బందెల యాదయ్య, రేఖ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

సంస్థాన్ నారాయణపురం: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెల్లికంటి సత్యం అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18 నియోజకవర్గంలో చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, అంజ య్య, శంకరయ్య, కలకొండ సంజీవ, మంచాల జంగయ్య, మల్లారెడ్డి, సైదులు, సంజీవ, సుధాకర్, భీమారెడ్డి, లచ్చి, మోత్యా, పెంటయ్య పాల్గొన్నారు.

యూత్ బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ వంటేరు సువర్ణ, బీఆర్‌ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఆదర్శ యువజన మండలి యూత్ బిల్డింగ్ నిర్మాణ పనులకు గురువారం సర్పంచ్ వంటేరు సువర్ణ, బీఆర్‌ఎస్ నాయకులు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వంటేరు సురేష్ రెడ్డి, ఉపసర్పంచ్ వాకిటి అమృత కిష్టయ్య, క్లెం జహంగీర్, గుణగంటి బాబురావు, బాల్ రెడ్డి, నర్సింహులు, బండ బాలసిద్దులు, బాలరాజు, సొప్పరి మధు, యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, కుమార్, రాము, రవి, యాదగిరి పాల్గొన్నారు.

చందుపట్లలో కంటి వెలుగు శిబిరం

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని గురువారం జెడ్పీటీసీ బీరు మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి వెలుగు శిబిరాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో అంధత్వ నివారణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ కాంచన, గాయత్రి, సురేష్, సుగుణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'దివీస్' ఈటీపీ ప్లాంట్ల సందర్శన

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని దివీస్ లేబోరేటరీస్ పరిశ్రమను గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్‌లు సందర్శించారు. మండల సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో వెళ్లిన సర్పంచ్‌లు పరిశ్రమలో ఏర్పాటు చేసిన వ్యర్థ రసాయనాల శుద్ధీరణ (ఈటీపీ) ప్లాంటుకు వెళ్లారు. వ్యర్థ రసాయనాలను ఏ విధంగా శుద్ధి చేస్తున్నారనే విషయాన్ని పరిశ్రమ ఈటీపీ ఏజీఎం డీపీ.రాఘవేంద్రరావు సర్పంచ్‌లకు వివరించారు. శుద్ధి చేయడం ద్వారా చిట్టచివరకు మిగిలే వ్యర్థాలను ఇటుకలుగా మార్చి పలు ప్రాంతాల్లోని సిమెంట్ పరిశ్రమల అవసరాలకు సరఫరా చేస్తామని పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ తెలిపారు. ఈటీపీ ప్లాంట్ నిర్వహణ చాలా బాగుందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మునగాల ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. కాగా, మండలంలో కొన్ని గ్రామాలకే అభివృద్ధి పనులకు సీఎస్‌ఆర్ నిధులు కేటాయించడం తగదని, అన్ని గ్రామాలకు పూర్తి స్థాయిలో కేటాయించాలని సర్పంచ్‌లు కోరారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు బీకేకే చౌదరి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని స్టోన్ క్రషర్‌లపై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం : ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా పేలుళ్ల జరుపుతున్న స్టోన్ క్రషర్‌లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య డిమాండ్ చేశారు. గురువారం ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. డిప్యూటీ తహసీల్దారు చారి, ఆర్‌ఐ వెంకట్ రెడ్డి హామీతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో ప్రభాకర్, సుదర్శన్,సుదర్శన్, ఆశయ్య, రాంబాబు,రమేష్ కుమార్ పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం



బొమ్మలరామారం : కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల గ్రామ శివారులో గల శ్రీరంగనాయక స్వామి ఆలయ వార్షిక ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్, ఎంపీటీసీ కుర్మిండ్ల అనితా ఈశ్వర్ గౌడ్, మచ్చ శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ అరుణ ఆనంద్, మేడబోయిన గణేష్, సుర్వి గోవింద్ గౌడ్, మోకు మధుసూదన్ రెడ్డి, పార్యారం రాములు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలో గురువారం ఓలేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎదునూరి ప్రేమలత, ఎంపీటీసీ కల్పన, ఉప సర్పంచ్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం

ఆత్మకూరు(ఎం): ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్-2పై పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బందికి అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం మండలంలోని రాఘవాపురం గ్రామంలో పర్యటించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ నిషేధంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ జిల్లా కోఆర్డినేటర్ నాగబాబు, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ పద్మావతి, సర్పంచ్ కమలమ్మ, ఏపీఓ బి. రమేష్, దొండ పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు.

బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం

ఆత్మకూరు(ఎం): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికం అని బీజేపీ పార్లమెంట్ మాజీ కో ఆర్డినేటర్ తుమ్మల మురళీధర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, సత్యనారాయణ, రాగటి మత్స్యగిరి, మజ్జిగ నరేష్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఆల్ ఇండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా డైరెక్టర్ కొడారి వెంకటేశం గురువారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

మహనీయుల ఆశయసాధనకు కృషిచేయాలి

భువనగిరిటౌన్ : మహనీయుల ఆశయసాధనకు కృషిచేయాలని మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య అన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల బహూకరణ

వలిగొండ : మండలంలోని సంగెం , రెడ్లరేపాక లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు గురువారం పీపుల్ ఫర్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్లు బహూకరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గ్రరపల్లి అరవింద్, సూరజ్ , ఉపాధ్యాయులు దామోదర్, భిక్షపతి,శ్రీరాములు, శ్రీనివాస్, స్వర్ణలత, నీరజ, వరమ్మ పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



సంస్థాన్ నారాయణపురం : బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



చౌటుప్పల్ : ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు



యాదగిరిగుట్ట : వికలాంగుల కాలనీలో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న రాజమణి

యాదగిరిగుట్ట: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం పట్టణంలోని పలు బూత్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో పట్టణ అధ్యక్షుడు భువనగిరి శ్యాంసుందర్, మండల అధ్యక్షుడు క్లెం శ్రీనివాస్, సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజమణి ఆధ్వర్యంలో ఆ పార్టీ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు రంగ సత్యం, రాచకొండ జానకిరాములు, తాళ్ల భాస్కర్‌రెడ్డి, ఆకుల చంద్రమౌళి, ఉమా, నరేష్, శివ రామములు, సాయి, చింటు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామంలో గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు పోట్ల్లో శ్యామ్‌గౌడ్ పార్టీ జెండాను ఎగురవేసి, బాణ సంచా కాల్చారు. అనంతరం బీజేపీ సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగారెడ్డి, సర్పంచ్ స్వప్నకృష్ణ, నర్సింహ గౌడ్ శ్రీకాంత్, సంతోష్, నర్సింహా చారి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని బూత్‌లలో ఆ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతిజ్ఞలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, దాసోజు భిక్షమాచారి, పిల్ల బుచ్చయ్య, కడారి అయిలయ్య, ఊదరి రంగయ్య, నర్సింహ, పర్నె అంజిరెడ్డి, చలమల్ల యాదిరెడ్డి, ఎర్ర వెంకటేశం, బాతరాజు గణేష్, ఎర్ర కిష్టయ్య, పోలేపల్లి ముత్తయ్య, పిల్ల యాదయ్య, లక్ష్మయ్య, మల్లేషం, సాయి, నర్సింహ, దాసు, శేఖర్‌రెడ్డి, ఊషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ మాజీ కన్వీనర్ తుమ్మల మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, రాగటి మత్స్యగిరి, బండారు సత్యనారాయణ, మజ్జిగ నరేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను బీజేపీ మండల అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బంధారపు లింగస్వామి, దంతురి సత్తయ్య, సి ఎస్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, బంధారపు రాములు, బచ్చు శ్రీనివాస్, మైసోళ్ల మత్స్యగిరి, అభితేజ్ రెడ్డి, అనిల్ కుమార్, పద్మారెడ్డి, పిట్టల రాజు, జంగయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి , మండల అధ్యక్షుడు తాటిపాముల శివక్రిష్ణ గౌడ్, నాయకులు బందారపు లింగస్వామి, ప్రభాకర్‌రావు, వనం అంజయ్య, శానగొండ మల్లికార్జున్, మురళి, లింగయ్య, కట్కూరి భిక్షపతి, నర్సింహ, సుధాకర్‌గౌడ్, చిన్నపాక స్వామి, జంగయ్య, కాలేరు హరికిషన్, నకిరేకంటి రవి, గంగాపురం భూపాల్, చంద్రగిరి వెంకటేష్, రమేష్, లింగస్వామి, అజయ్, మధు, గట్కు శ్రీనివాస్, ఎండీ నజీర్, నవీన్, రాజు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పలుగ్రామాల్లో గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెమిల, రాజాపేట, పుట్టగూడెం తదితర గ్రామాల్లో పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, ఎంపీటీసీ రాజు, మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు చల్మలపల్లి లక్ష్మణ్, గాండ్ల నర్సింగరావు, బిల్లకుదురు బాలయ్య, సిద్దేశ్వర్, శ్రీనునాయక్, శేఖర్‌రెడ్డి, విజయ్, ఉపేందర్, బీరయ్య, శ్రీహరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి అన్నపూర్ణమ్మ, ఎలగల రాజయ్య, పాపయ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, సుభాషిణి, మాధవి, పీఏసీఎస్ చైర్మెన్ నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ ముత్యాలు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, చంద్రమౌళి పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకుని, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెండెం నర్సింహులు, బోరెడ్డి పురుషోత్తమ్‌రెడ్డి, రమేశ్‌నాయక్, సత్యనారాయణ, నర్సింహ యాదవ్, నరేందర్‌నాయక్, శత్రునాయక్, పడాల శ్రీనివాస్, జక్కుల వెంకటేశం, రామచంద్రం, క్రిష్ణ, కనకయ్య, భాస్కర్, ర్యాకెల రమేశ్, కోట సురేశ్, ఎల్లయ్య, లచ్చయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు చామాపూర్ గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తిరుమలరెడ్డి, ఎల్లేష్, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వీరారెడ్డి, సూరపల్లి శివాజీ, వంగరి రఘు, దేవందర్, దాసోజు వెంకటాచారి, జక్కర్తి భిక్షపతి, బూస శ్రీనివాస్, భాస్కర్ నర్సింహ, రాములు, లింగస్వామి, భిక్షపతి, శ్రీను, సంజీవ,గిరి, జగన్, సోమ్లా నాయక్ పాల్గొన్నారు.